Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Eenadu
**Date:** 29/07/2014
**Edition:** Hyderabad
**Page No:** 12
**Headline:** TCS IT WIZ Quiz at Bharatiya Vidya Bhavan on 1st

## 1న భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ ఐటీ క్విజ్

ఈనాడు, హైదరాబాద్: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐటీ క్విజ్‌ను ఆగస్టు 1న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ భారతీయ విద్యాభవన్‌లో నిర్వహిస్తోంది. దీన్ని దేశ వ్యాప్తంగా 14 నగరాల్లో జరుపుతున్నారు. ఎనిమిది నుంచి 12వ తరగతి విద్యార్థులు ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చు. ప్రతి విద్యాసంస్థ ఇద్దరు విద్యార్థుల బృందంతో టీమ్‌లను పంపవచ్చు. ఆసక్తిగల వారు ఈనెల 30వ తేదీ లోపు మాదాపూర్‌లోని టీసీసీ కంపెనీలోని టీసీఎస్ ఐటీ క్విజ్ కోఆర్డినేటర్‌కు పంపాలి. పేర్లను www.tcsitwiz.com లో నమోదు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 09705391007లో సంప్రదించవచ్చు.

Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Eenadu
**Date:** 02/08/2014
**Edition:** Hyderabad
**Page No:** 14
**Headline:** TCS IT quiz winners



టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐటీ విజ్ పేరిట శుక్రవారం నగరంలో నిర్వహించిన ప్రాంతీయస్థాయి క్విజ్ పోటీల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఎస్ఆర్ నగర్ శాఖ విద్యార్థులు సిద్ధార్థ్ బీ రావు, ఉపమన్యు దత్త విజేతలుగా నిలిచారు. అలాగే రన్నరప్‌గా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రణవ్ మిహిర్, అర్జున్ ఎస్ కల్లాపూర్ ఎంపికయ్యారు. వీరికి టీసీఎస్ ప్రాంతీయ అధిపతి రాజన్న, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి హరిప్రీత్ సింగ్ విచ్చేసి ఐప్యాడ్, ట్రోఫీ, మెడల్ బహుకరించారు. ఫైనల్ పోటీలు ఈసారి డిసెంబరు 14న ముంబాయిలో జరగనున్నాయి. – ఈనాడు, హైదరాబాద్